
జమ్మిచెట్టుకు పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి


సైదాబాద్‌లో విజయదుర్గా మాతను పల్లకిలో ఊరేగిస్తున్న భక్తులు


ఉమానాగలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద జమ్మిపూజ చేస్తున్న ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి


ఆదిత్యానగర్‌కాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో జమ్మిపూజ

దసరా సంబురం

ముగిసిన విజయదశమి వేడుకలు

కిటకిటలాడిన ఆలయాలు, మండపాలు

అలయ్ బలయ్‌తో సందడి


తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే దసరా సంబరాలు వైభవంగా ముగిశాయి. ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లోని మండపాల్లో అమ్మవార్లకు తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించి గంగమ్మ ఒడికి చేర్చారు. అమ్మవారి ఆలయాలు, మండపాల వద్ద జమ్మిపూజ, రావణ దహన కార్యక్రమాలు నిర్వహించారు. జమ్మి ప్రతిని ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఆలయాల ప్రాంగణంలోని చెట్లపై ఉన్న పాల పిట్ట దర్శనం చేసుకున్నారు. – ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


కొత్తపేట ప్రసన్న మహంకాళీ ఆలయంలో దసరా వేడుకలో పాల్గొన్న భక్తులు (ఇన్‌సెట్‌లో) అమ్మవారి ఆలయంలో జమ్మిచెట్టుకు పూజలు


బండారు దత్తాత్రేయను సన్మానిస్తున్న శ్రీనివాస్‌గుప్తా


కర్మన్‌ఘాట్ శ్రీరాంలీలా మైదానంలో రావణ దహనం


కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ ప్రాంగణంలో జమ్మి పూజలో పాల్గొన్న నల్లా రఘుమారెడ్డి దంపతులు


అష్టలక్ష్మిదేవాలయంలో శమీ పూజ


కర్మన్‌ఘాట్ శ్రీరాంలీలా మైదానంలో జమ్మిపూజ


వేలంలో అమ్మవారి శేష వస్త్రాలు దక్కించుకున్న భక్తులకు జ్ఞాపికలు అందజేస్తున్న నిర్వాహకులు


పాపిరెడ్డి కాలనీలో జమ్మి పూజలో పాల్గొన్న కాలనీవాసులు


ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


ఓల్డ్‌మలక్‌పేట పోచమ్మ దేవాలయంలో..


దసరా ఉత్సవాలో పాల్గొన్న భక్తులు


రావణ దహనం


లింగోజిగూడలో..


అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న మహిళలు


బండారు దత్తాత్రేయను సత్కరిస్తున్న విశ్వకర్మ మహాసభ అధ్యక్షుడు జగన్నాథం


ప్రత్యంగిరా దేవాలయంలో శమీ పూజ

ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు


పూజల్లో పాల్గొన్న భక్తులు

వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. చివరిరోజు ఆదివారం సువర్ణ పుష్పార్చన, యాగశాలలో పంచసూక్త హోమం, పరివార హోమం, మహాపూర్ణాహుతి, తిలకధారణ, చక్రస్నానం, కుంభ సంప్రోక్షణ, మహానివేదన, అన్న ప్రసాద వితరణ, తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. పూజల్లో రంగినేని వెంకట్‌రావు, లక్ష్మయ్య, సత్యనారాయణ, జగదీశ్‌కుమార్, పాపారావు, సత్తయ్య, శ్రీధర్, రామలక్ష్మి, సాంబశివరావు, సునీల్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

జనప్రియ హోమ్స్‌లో..

చింతలకుంట జనప్రియహోమ్స్‌లోని శ్రీ గోదా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం నిత్యహోమం, పూర్ణాహుతి, పుష్పయాగం, ధ్వజావ రోహణం, ద్వాదశారాధన సప్తావరణములు, మహాదాశీర్వచనం, పండిత సన్మానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీ.వీ.నర్సింహారావు, కార్యదర్శి కే.మహేష్‌బాబు, పవన్‌గుప్తా, దుర్గాప్రసాద్, మాచేశ్వరశాస్త్రి పాల్గొన్నారు.

బంగారు కిరీటం సమర్పణ

చార్మినార్: మీరాలంమండి శ్రీ మహంకాళేశ్వర దేవాలయం అమ్మవారికి ప్రత్యేకంగా తయారు చేయించిన బంగారు కిరీటాన్ని సమర్పించారు. దసరా శరన్నవరాత్రి వేడుకల ముగింపు సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం బంగారు కిరీటంతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో కాట రమేష్, మహేష్, గబ్బర్, శ్రీకాంత్, దన్ను, లకన్ తదితరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయకు బజరంగ్‌సేన సన్మానం

అబిడ్స్: నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో రాష్ట్ర బజరంగ్‌సేన అధ్యక్షుడు ఎస్‌ఆర్ లక్ష్మణ్‌రావు హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయను సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఆర్ లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ ప్రజల్లో స్నేహభావాలు, ప్రేమానురాగాలు పెంపొందించేందుకు అలయ్ బలయ్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ప్రతి సంవత్సరం బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. కార్యక్రమంలో హరి, నరేష్, కౌశిక్, అవినాష్‌దేవుడా తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాదివారికి పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వండి

అబిడ్స్: ఉత్తర భారతీయులకు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని గోషామహల్ నియోజకవర్గానికి చెందిన ఆల్ ఇండియా కాంగ్రెస్ ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ నిర్మల్‌కుమార్ యాదవ్ అన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో పలు రాష్ట్రాలకు చెందిన దాదాపు లక్షమంది ఉత్తర భారతీయులు ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉత్తర భారతీయులు ఉన్నారన్నారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు ఆయన మెమోరాండం అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. 35 సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా సేవలందిస్తున్న తనను గుర్తించి నామినేటెడ్ పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

చార్మినార్: ప్రజలకిచ్చిన ఆరు హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని బీఆర్‌ఎస్ చార్మినార్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ అన్నారు. ఆదివారం పురానీ హవేలీలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని, మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ పేరుతో పరీవాహక ప్రజలను రోడ్డు పాల్జేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలిచ్చి పక్కన పెట్టిందని ఆరోపించారు. ముఖ్యంగా ముస్లిం మైనార్టీ ప్రజలను పూర్తిగా పక్కన పెట్టిందని విమర్శించారు. చేపట్టబోయే సర్వేలో ముస్లిం మైనార్టీల ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో ముస్లిం మైనార్టీలకు పెద్ద పీట వేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



బోడుప్పల్: విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. 24వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దశలవారీగా అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా తాగునీరు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్యుత్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, 24వ డివిజన్ కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేష్‌యాదవ్ పాల్గొన్నారు.

విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన

ఉప్పల్: చిలుకేశ్వర ఆంజనేయస్వామి దేవస్థానం హరిహర క్షేత్రం చిలుకానగర్‌లో విజయదశమి పండుగ సందర్భంగా మూలవిరాట్‌కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుబాష్‌రెడ్డి, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు

చంపాపేట: శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి జన్మదినం సందర్భంగా ఆదివారం చంపాపేటకు చెందిన రాష్ట్ర స్వర్ణకార సహకార సంఘ అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి ఆధ్వర్యంలో మధుసూదనాచారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ నేతలు భారీ కేక్‌ను కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో రామదాసు లక్ష్మణాచారి, రాగిఫణి సతీష్‌కుమార్, కేశవాచారి, పోతులూరి చారి, నారాయణదాస్, సతీష్‌చారి పాల్గొన్నారు.


మధుసూదనాచారికి శుభాకాంక్షలు తెలుపుతున్న రాఘవాచారి


మధుసూదనచారితో బీఆర్‌ఎస్ నాయకులు

దిల్‌సుఖ్‌నగర్: తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి పుట్టిన రోజు పురస్కరించుకుని ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారోజు రామాచారి, తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గౌర శ్యామ్ సుందర్‌రావు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.


అన్నదానం, దుప్పట్ల పంపిణీ

నాగోలు: ఎమ్మెల్సీ మధుసూదనాచారి జన్మదినం సందర్భంగా బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సిరికొండ శివప్రకాష్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తపేట మారుతినగర్‌లోని మల్లికార్జున వృద్ధాశ్రమంలో దుప్పట్లు, పండ్లు అందజేశారు. అనంతరం సాగర్‌రింగ్‌రోడ్డులోని శ్రీ కీర్తన అనాథ ఆశ్రమంలో విద్యార్థుల నడుమ కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శివప్రకాష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజ సమస్యలపై మధుసూదనాచారికి పూర్తి అవగాహన ఉందని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సూచనలతో ప్రజా సమస్యలపై శాసన మండలిలో ప్రశ్నించే గొంతుక అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్, విజయలక్ష్మి, నర్సిరెడ్డి, రాగిరి ఉదయ్‌గౌడ్, రవియాదవ్, అజయ్ కుమార్, సతీష్‌యాదవ్, మహిపాల్‌రెడ్డి, రాకేష్‌కుమార్, సూర్య, ప్రవీణ్‌చారి, నిఖిల్‌గౌడ్ పాల్గొన్నారు.

హానికరమైనా తొలగించరా?


నాగోలు మూసీ పరిసరాల్లో ఏపుగా పెరిగిన కోనో కార్పస్ చెట్లు

నాగోలు: పర్యావరణ పరిరక్షణకు ఎల్‌బీనగర్‌లోని వివిధ ప్రాంతాల్లో కోనోకార్పస్ చెట్లు నాటారు. చూడటానికి ఆకర్షణీయంగా ఉండే కోనో కార్పస్ చెట్లను కొత్తపేట డివిజన్‌లోని మూసీ పరిసరాలతో పాటు ఫత్తుల్లాగూడలోని వివిధ ప్రాంతాల్లో భారీ ఎత్తున నాటారు. కోనోకార్పస్ చెట్లు ప్రజారోగ్యం, పర్యావరణంపై దుష్ప్రభావం చూపుతాయని నిర్ధారణ కావడంతో నాటడంపై నిషేధించారు. శాస్త్రవేత్తల పరిశోధనల ఫలితంగా ఈ చెట్లతో ఎలాంటి ఉపయోగం లేదని, పుప్పొడి కారణంగా శ్వాసకోశ సమస్యలు, అస్తమా, అలర్జీ, చర్మవ్యాధులు వస్తాయని తేలింది. భూగర్భ జలాలను పెద్ద మొత్తంలో పీల్చుకుంటాయని ఈ చెట్ల కింద ఉన్న కేబుల్, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్‌కు సైతం ఇబ్బందులు తప్పవని తేలింది. దీంతో ప్రభుత్వం ఈ మొక్కలు నాటడాన్ని నిషేధించింది.


నాగోలు బ్రిడ్జిపై..

ఇతర మొక్కలు నాటాలి..

మూసీ వెంబడి అధికారులు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారు. కొత్తపేట, నాగోలు, పరిసర ప్రాంత కాలనీవాసులు వాకింగ్ కోసం వస్తున్నారు. ఇక్కడ పెద్ద ఎత్తున్న కోనోకార్పస్ చెట్లు ఉండటంతో తమ ఆరోగ్యాలు చెడిపోతాయని భయపడి ఇటువైపు రావడం మానేశారు. నాగోలు, కొత్తపేట డివిజన్ పరిధిలోని మూసీ పరిసరాలు, ఫత్తుల్లాగూడలోని పాత డంపింగ్ యార్డు, డీఆర్‌ఎఫ్ కేంద్రం, జంతు సంరక్షణ కేంద్రం, మహాప్రస్థానం, భవన నిర్మాణ వ్యర్థాల శుద్ధి కేంద్రాల వద్ద నాటిన కోనో కార్పస్ మొక్కలను తొలగించి ఆ స్థానంలో ఇతర మొక్కలు నాటాలని వాకర్స్, స్థానికులు కోరుతున్నారు.